సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 25 అక్టోబరు 2024 | పేజీలు 8

## శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం రూ.2.58 కోట్లు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైల భ్రమరాంబ,మల్లికార్జున స్వామి, అమ్మవారి హుండీలా ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఇన్చార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గత 28 రోజులలో భక్తులు సమర్పించిన కానుకల్లోరూ.2,58,56,737 నగదుతో పాటు 379 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారం,8 కేజీల 030 గ్రాముల వెండి వెండి ఆదాయంగా చేకూరినట్లు పేర్కొన్నారు.యుఎస్ఏ డాలర్లు 1093,కెనడా డాలర్లు 215,యుకే పౌండ్సు 20,యూ.ఏ.ఈ.దిర్హమ్స్ 10,మలేషియా రింగిట్స్ 21,మాల్దీవ్స్‌రుఫీయాస్10,ఈరోస్ 10, సింగపూర్ డాలర్లు 2,

మిగతా 2లో


హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

## జిల్లా అధికారుల పై
# బదిలీ వేటు

- డీఆర్ఓ,డిఈఓ,ఆర్‌డిఓలు బదిలీ

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా అధికారులపై బదిలీ వేటు పడింది. వైసీపీ హాయాం నుంచి జిల్లా అధికారులుగా బాధ్యతలు నిర్వహించిన అధికారులతోపాటు వివిధ కారణాలతో ప్రభుత్వం బదిలీ చేసింది. నంద్యాల జిల్లా డీఆర్వో పద్మజ నవంబర్‌లో పదవి విరమణ చేయనున్నారు. ఆమెపై బదిలీ వేటు పడింది. ఆమెను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించింది. ఆమె స్థానంలో కర్నూలు 4వ యూనిట్ హెచ్ఎన్ఎస్ఎస్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ రాము నాయక్ ను నంద్యాల డిఆర్వోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నంద్యాల డిఇఓ సుధాకర్‌రెడ్డిని బదిలీ చేసింది. డోన్ డిప్యూటి డిఇఓగా ఉన్న ఆయనకు నంద్యాల జిల్లా ఇన్‌చార్జి డిఇఓగా పని చేస్తున్నారు. ఆయన స్థానంలో కర్నూలు డైట్ కళాశాలలో సీనియర్ అధ్యాపకులు జనార్ధన్‌రెడ్డిని నియమించింది. నంద్యాల ఆర్డీవో మల్లిఖార్జునరెడ్డి, డోన్ ఆర్డీవో మహేశ్వరరెడ్డి, ఆత్మకూరు ఆర్డీవో ఎం.దాసులను బదిలీ చేసింది.దాసు ఈ నెల 31న పదవి విరమణ చేయనున్నారు. పదవి విరమణ చేసిన

మిగతా 2లో


డిఆర్వో పద్మజ


నంద్యాల ఆర్డీవో మల్లిఖార్జునరెడ్డి


నంద్యాల డిఇఓ సుధాకర్‌రెడ్డి


బదిలీ అయిన ఆత్మకూరు ఆర్డీవో ఎం.దాసు


నంద్యాల కొత్త డిఆర్వో రాము నాయక్


నంద్యాల కొత్త ఆర్డీవో విశ్వనాథ్


నంద్యాల కొత్త డిఇఓ జనార్ధన్‌రెడ్డి


బదిలీ అయిన డోన్ ఆర్డీవో మహేశ్వరరెడ్డి

## కర్నూలు మార్కెట్ యార్డుకు
# అధికంగా తరలివస్తున్న ఉల్లి పంట

- చోటు లభించక ఇబ్బందులు పడుతున్న రైతులు


మార్కెట్‌కు తరలివచ్చిన ఉల్లి పంట

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కర్నూలు మార్కెట్‌యార్డుకు గత రెండురోజులుగా ఉల్లి పంట అధికంగా తరలివస్తోంది. ఉల్లికి మంచి రేటు ఉండటంతో రైతులు తమ ఉత్పత్తులను కర్నూలు మార్కెట్‌యార్డుకు తరలిస్తున్నారు. గత వారంరోజులుగా వర్షాలు బాగా పడుతు ఒడడంతో ఉల్లికి మంచి ధర ఉందన్న ఉద్దేశ్యం తో పంటను పొలాల్లో ఉంచకుండా రైతులు పంటను కోసి మార్కెట్‌కు తరలిస్తున్నారు. గురువారం ఒక్కరోజే 75వేలక్వింటాళ్ల ఉల్లి పంటను రైతులు కర్నూలు మార్కెట్‌యార్డుకు తీసుకవచ్చారు. పంట అధికంగా తరలిస్తుండటంతో యార్డులో ఉంచడానికి స్థలం కరువైంది. దీంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అదే విధంగా ఉల్లికి మంచి గిట్టుబాటు ధర ఉండటంతో రైతులు తమ పంటను ఇప్పుడే విక్రయించుకుంటే బాగుంటుందని పంటను తరలిస్తున్నామని పలువురు రైతులు తెల్పుతు న్నారు. మార్కెట్‌యార్డు అధికారులు వ్యాపా రులతో మాట్లాడి తమకు న్యాయం చేయాలని పలువురు ఉల్లి రైతులు కోరుతున్నారు. మార్కెట్ యార్డులో రైతులు తీసుకొని వచ్చిన ఉల్లి పంటలను ఉంచడానికి స్థలం లేకపోవ డంతో మార్కెట్‌యార్డు అధికారులు ఇబ్బందులు ఎదురుకుంటున్నారు.

మిగతా 2లో

## శ్రీశైలం డ్యామ్
# నాలుగు గేట్లు ఎత్తివేత..

- ఈ ఏడాది ఆరోసారి డ్యాం గేట్ల ఎత్తివేత
- ఇన్ ఫ్లో 1,89,328 క్యూసెక్కులు
- అవుట్ ఫ్లో 1,80,176 క్యూసెక్కులు

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** కృష్ణానది పరివాహక ప్రాంతాల నుండి శ్రీశైల జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది.దీంతో డ్యాం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది.ఈ క్రమంలో గురువారం ఉదయం 8 గంటలసమయంలో డ్యామ్ రేడియల్ క్రస్ట్ గేట్లలో ఒక గేటు ద్వారా

మిగతా 2లో


నాలుగు గేట్ల ద్వారా దిగువకు విడుదలవుతున్న నీటి దృశ్యం

## ఉల్లి రైతుల సమస్యలను
# పరిశీలించి, పరిష్కరిస్తాం

- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా


రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** కర్నూలు మార్కెట్ యార్డ్‌లో ఉల్లిరైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రైతులకు హామీ ఇచ్చారు.గురువారం గోనెగండ్ల మండలం కుర్నూరు గ్రామ పొలాల్లో ఉల్లి పంటను గ్రేడింగ్ చేస్తున్న రైతులతో కలెక్టర్ సంభాషించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

మిగతా 2లో

## పంటల భీమా పథకానికి
# రైతులు పేర్లను నమోదు చేసుకోండి

- ఫసల్ భీమా యోజనకు రైతులను ప్రోత్సహించండి
- నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** భారీ వర్షాల వల్ల రబీ సీజన్‌లో నష్టపోయిన పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద నామమాత్రపు ప్రీమియం చెల్లింపుకు రైతులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వ్యవసాయాధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి వ్యవసాయ శాఖ డైరెక్టర్ కార్యాలయం నుంచి

మిగతా 2లో


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, వ్యవసాయాధికారి

## శుభకార్యానికి వెళ్తూ..
# తిరిగి రాని లోకాలకు..!

- రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి
- మృతి చెందిన ముగ్గురు కర్నూలు వాసులే..!



మృతిచెందిన ప్రేమ్‌కుమార్,వాసవి (ఫైల్‌ఫోటో), సుచిత(ఫైల్‌ఫోటో)

**కర్నూలు క్రైమ్, మేజర్ న్యూస్:** శుభకార్యానికి వెళ్తూ ఆ కుటుంబంలోని ముగ్గురు తిరిగి రాని లోకాలకు వెళ్లారు. కడప జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలుకు చెందిన ముగ్గురు మృతి చెందారు. వివరాల్లోకి వెళితే.. కర్నూలుకు చెందిన సిరిచందనకు, తిరుపతికి చెందిన రోహిత్‌కు ఈ నెల 20వ తేదీన వివాహం జరిగింది.

మిగతా 2లో

సూర్య

శుక్రవారం | 25 అక్టోబరు 2024

## శ్రీశైల మల్లన్న హుండీ ఆదాయం రూ.2.58 కోట్లు

(మొదటి పేజి తరువాయి)

మారీటియస్ రూపాయలు 25 తదితర విదేశీ కరెన్సీ ఆదాయంగా చేకూరినట్లు తెలిపారు. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం డ్యామ్ నాలుగు గేట్లు ఎత్తివేత..

(మొదటి పేజి తరువాయి)

నీటి విడుదలను జల వనరుల శాఖ అధికారులు ప్రారంభించారు. మరలా ఉదయం 10 గంటల తర్వాత మరో మూడు గేట్లు తెరచి మొత్తంగా నాలుగు గేట్ల ద్వారా 1,12,300 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు. జూరాల,సుంకేసుల ప్రాజెక్టుల ద్వారా శ్రీశైల జలాశయానికి 1,89,328 క్యూసెక్కుల వరద నీరొచ్చి శ్రీశైలానికి చేరుతోంది. నాలుగు గేట్ల ద్వారా 1,12,300 క్యూసెక్కులు, కుడి,ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి ద్వారా 67,876 క్యూసెక్కులు మొత్తంగా 1,80,176 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది. గడచిన 24 గంటల వ్యవధిలో ఆంధ్ర పరిధిలోని కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 15.213 మిలియన్ యూనిట్లు,తెలంగాణ రాష్ట్ర పరిధిలోని ఎడమ గట్టు భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 16.744 మిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేశారు. ఇందుకుగాను జలాశయం నుంచి 67,165 క్యూసెక్కుల నీటిని వినియోగించుకున్నారు. కాగా జలాశయం బ్యాక్ వాటర్ ద్వారా హెచ్ఎన్ఎస్-ఎస్ కు 1,519 క్యూసెక్కులు,మహాత్మా గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి 1,600 క్యూసెక్కులు, పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ కు 23,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

## జిల్లా అధికారుల పై బదిలీ వేటు

(మొదటి పేజి తరువాయి)

తర్వాత కంభం పిఎస్‌విపిఆర్ఆర్ యూనిట్ స్పెషల్ డిప్యూటి కలెక్టర్ దాసిరెడ్డి నాగజ్యోతిని నియమించింది. మల్లిఖార్జునరెడ్డి స్థానంలో కర్నూలు హెచ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ -3 స్పెషల్ డిప్యూటి కలెక్టర్ విశ్వనాథ్‌ను మహేశ్వరరెడ్డి స్థానంలో, తిరుపతి విసిఐసి స్పెషల్ డిప్యూటి కలెక్టర్ కెపి నరసింహులును నియమించింది. బదిలీ అయిన ముగ్గురిలో మల్లిఖార్జునరెడ్డిని, మహేశ్వరరెడ్డిలను జిఎడిలో రిపోర్టు చేయాలని ఆదేశించింది.

## శుభకార్యానికి వెళ్తూ తిరిగి రాని లోకాలకు..!

(మొదటి పేజి తరువాయి)

తిరుపతిలో గురువారం రిసెప్షన్ పెట్టుకున్నారు. అయితే బుధవారం కారులో తిరుపతికి బయలుదేరారు. రైల్వే కోడూరు వద్ద తిరుపతి నుంచి కడప వైపు వస్తున్న ఆర్టీసీ బస్సు కారును ఢీకొట్టింది. ఈ సంఘటనలో సుచిత(49), ప్రేమ్‌కుమార్(55), అతని భార్య వాసవి(45) మృతిచెందారు. దీంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జిల్లా విద్యా శాఖ అధికారిగా జనార్ధన్ రెడ్డి



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారిగా జనార్ధన్ రెడ్డిని ప్రభుత్వం నియమించింది. జనార్ధన్ రెడ్డి కర్నూలు డైట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహించారు. ప్రభుత్వం జనార్ధన్ రెడ్డిని నంద్యాల జిల్లా విద్యా శాఖ అధికారిగా నియమిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం జిల్లా ఇన్చార్జి విద్యా శాఖ అధికారి గా పని చేస్తున్న సుధాకర్ రెడ్డి డోన్ డిప్యూటీ డి ఈ ఓ గా బాధ్యతలు నిర్వహిస్తారు.

## భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం



రైతులతో చర్చిస్తున్న ఆర్‌డిఓ

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** 44వ జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు కోల్పోతున్న రైతులకు తగిన న్యాయం చేస్తామని నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. మండలంలోని చాగలమర్రి,మల్లెవేముల గ్రామాల్లో 44వ జాతీయ రహదారి నిర్మాణంకు సంబంధించిన భూములను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మల్లెవేముల గ్రామంలోరైతులు మల్లారెడ్డి,పక్రుద్దీన్,నరసింహారెడ్డి విఘ్నేశ్వరరెడ్డి తదితర రైతులు గ్రామానికి సమీపంలో ఉన్న మంచి విలువైన సాగు పొలాలను హైవే నిర్మాణం కోసం కోల్పోతున్నానమని తమకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం అందజేయాలని ఆర్‌డిఓను కోరారు. ఈ సందర్భంగా ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చాగలమర్రి నుండి కడప జిల్లా వేంపల్లె వరకు హైవే రహదారి పనుల నిమిత్తం భూముల సర్వే పూర్తయిందని, భూముల కొనుగోలు కోసం పొలాలను పరిశీలిస్తున్నామని అన్నారు. మల్లేవేముల, చాగలమర్రి గ్రామాలకు చెందిన 23 ఎకరాల పొలాలను హైవే రహదారి కోసం రైతుల నుంచి భూములను కొనుగోలు చేసేందుకు పరిశీలిస్తున్నామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం భూములను కొనుగోలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రవికుమార్,హైవే డిటి మంజూరు,జేఈ సురేంద్రనాథ రెడ్డి,విఆర్‌ఓలు ప్రసాద్,ఇమాం,పంచాయితీ కార్యదర్శి నాగార్జున,సర్వేయర్లు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డుకు అధికంగా తరలివస్తున్న ఉల్లి పంట



మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మీ

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా మార్కెట్ యార్డు కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, గత మూడు రోజులు నుండి కర్నూలు మార్కెట్ యార్డుకు ప్రతి రోజు దాదాపు 40 వేలబస్తాల ఉల్లి పంట వస్తుందని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఉల్లి పంట మార్కెట్ యార్డుకు రైతులు తీసుకొని వస్తున్నారని ,రైతులు తమ పంటలను తీసుకొని వచ్చిన సాయంత్రానికి మార్కెట్ యార్డు నుండి బయటకు వెళ్ళె పరిస్థితి లేదని మళ్ళీ మరుసటి రోజున కొత్తగా రైతులు తమ పంటలను మార్కెట్‌కు తీసుకొని వస్తున్నారని తెలిపారు. గత నాలుగు రోజుల నుండి ఇంటర్‌నెట్ ప్రాంబ్లం ఉండడంతో ఆఫ్‌లైన్‌లో అమ్మేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మార్కెట్‌లో పంట నిల్వ ఎక్కువ కావడంతో దానిని బయటకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆఫ్‌లైన్ విధానంలో ఉదయం నాలుగు గంటల సమయంలో ఆఫ్‌లైన్ విధానంతో వేలం వేయడంతో రైతులు తమ పంటలను అమ్ముకొని వెళ్లిపోతున్నారని అన్నారు. గత పది సంవత్సరాల్లో ఉల్లికి ఇంత ధర ఎప్పుడు లేదని ,నిన్నటి రోజున 44 వేల బస్తాల ఉల్లి పంట మార్కెట్‌కు వస్తే మంచి రకం ఉల్లి బస్తా రూ.4500కు అమ్ముడు పోయిందని,మధ్య రకం ఉన్న పంటలు రూ.3,500, క్వాలిటీ లేని పంట రూ.వెయ్యిలు అమ్ముడుపోయినట్లు తెలిపారు. రైతులు తమ పంటలను గతంలో తాడేపల్లి గూడెంలో,అలాగే హైదరాబాదుకు తరలిస్తుండేవారని,కానీ ఈ సంవత్సరం కర్నూలు మార్కెట్‌యార్డులో ధరలు బాగా ఉండడంతో రైతులు తమ పంటలను కర్నూలు మార్కెట్ యార్డుకు తరలించడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. దీంతో కర్నూలు మార్కె యార్డులో ఉల్లి పంట అధికమైందని అన్నారు.

## ఉల్లి రైతుల సమస్యలను పరిశీలించి, పరిష్కరిస్తాం

(మొదటి పేజి తరువాయి)

ఈసందర్భంగా కలెక్టర్ ఉల్లి పంట గ్రేడింగ్ చేస్తున్న రైతు గోకారితో మాట్లాడుతూ ఎన్ని ఎకరాలలో ఉల్లిపంట సాగు చేస్తున్నారు..? ఒక ఎకరాకు ఎంత పెట్టుబడి అవుతుంది..? ఎకరాకు ఎన్ని క్వింటాళ్ల దిగుబడి వస్తుంది? అని ఆరా తీశారు..ఎకరానికి లక్ష రూపాయల వరకు పెట్టుబడి అవుతుందని, దాదాపు 90 నుండి 100 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని రైతు తెలిపారు.. పంటకు మంచి ధర వచ్చే వరకు నిల్వ ఉంచేందుకు వీలవుతుందా అని కలెక్టర్ రైతులను అడిగారు. ఎర్ర ఉల్లిగడ్డలు కాబట్టి వారానికి మించి నిల్వ ఉంచితే కుళ్లిపోతాయని, అందుకే వెంటనే అమ్మతామని రైతులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం కలెక్టర్ రంజిత్ బాషా ఉల్లి పంట.విక్రయాల గురించి రైతులను ఆరా తీశారు. తాడేపల్లిగూడెంకు తీసుకెళ్తామని, అక్కడ తమ ఎదురుగానే వేలం పాడి ధరను నిర్ణ యించడం వల్ల తమకు అనుకూలంగా ఉంటుందని, కర్నూలు మార్కెట్ యార్డ్ లో ఎంత మేరకు ధర ఇస్తున్నారు.



అని చివరివరకూతెలియడం లేదని రైతులు కలెక్టర్ దృష్టికి సమస్యను రైతులు తెచ్చారు. ఈ అంశాన్ని పరిశీలించి, రైతులకు అనుకూలంగా ఉండేలా తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అధికారులు పాల్గొన్నారు.

## పంటల బీమా పథకానికి రైతుల పేర్లను నమోదు చేసుకోండి

(మొదటి పేజి తరువాయి)




ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కరదీపికలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజకుమారి, వ్యవసాయాధికారులు

ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ పంటల బీమా పథకం అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రాజకుమారి, వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, అన్ని క్లస్టర్ల ఏడీఏలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ రబీ సీజన్‌లో నష్టపోయిన పంటలకు బీమా పథకానికి అర్హత కలిగిన రైతుల నుంచి నామమాత్ర పు ప్రీమియం చెల్లించేలా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 15 నాటికి పంటల బీమా నమోదు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పంటల బీమా పథకానికి రైతులే స్వచ్ఛందంగా వచ్చి ప్రీమియం నగదు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో శనగ, వరి, జొన్న, మినుము, వేరుశనగ, ఉల్లి పంటలను గ్రామ, మండల యూనిట్లుగా తీసుకుని డిసెంబర్ 15లోపు నామమాత్రపు ప్రీమియ చెల్లిస్తే ఏఐసి, ఫ్యూచర్ జనరల్ బీమా కంపెనీల నుంచి పంట నష్టపరిహారం అందిస్తాయని కలెక్టర్ తెలిపారు. నష్టపోయిన శనగ పంటను గ్రామ యూనిట్‌గా తీసుకుని ఎకరాకు రూ.84లు నామమాత్రపు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు రూ.28వేలు బీమా వర్తిస్తుందన్నారు. వరిపంటను మండల యూనిట్‌గా తీసుకుని ఎకరాకు రూ.126లు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు రూ.42వేలు, జొన్నపంటకు మండల యూనిట్‌గా తీసుకుని ఎకరాకు రూ.60లు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు రూ.19,800,మినుముపంటకు ఎకరాకురూ.48లు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు రూ.19వేలు వర్తిస్తుందన్నారు. అలాగే వేరుశనగ పంటను జిల్లా యూనిట్‌గా తీసుకుని ఎకరాకు రూ.64లు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు రూ.32వేలు, ఉల్లి పంటను జిల్లా యూనిట్‌గా తీసుకుని ఎకరాకు రూ.90లు ప్రీమియం చెల్లిస్తే ఎకరాకు రూ.45వేలు బీమా వస్తుందని ఆమె వివరించారు. అంతకు ముందు జిల్లాలో మూడు నెలల్లో చేతికి వచ్చే శనగ పంటను రూ.70వేల హెక్టార్లలో వేసి మిగిలిన 9నెలల కాలం వృధాగా ఉంచుతున్నారని అగ్రికల్చర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తల సహకారంతో ప్రత్యామ్నాయ పంటల దిగుబడిని ప్రోత్సహించేందుకు అవకాశం కల్పించాలని వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్‌కు కలెక్టర్ నివేదించారు. అలాగే జిల్లాలో మహానంది, ప్యాపిలి, డోన్ పరిధిలోని మండలాల్లో అధిక దిగుబడినిచ్చే అరటిపంటను సంవత్సరం పాటు కొనసాగింపుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ విస్తరణకు కరదీపికలను కలెక్టర్, వ్యవసాయాధికారులు ఆవిష్కరించారు.

## ర్యాగింగ్‌కు దూరంగా ఉంచాలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** వైద్య విద్యార్థులను ర్యాగింగ్‌కు దూరంగా ఉంచాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకట శేషాద్రి అన్నారు. పత్రికల్లో వచ్చిన ర్యాగింగ్ కథనాలపై ఆయన స్పందించారు. గురువారం కర్నూలు మెడికల్ కళాశాలను ఆయన సందర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ చిట్టినరసమ్మ, కమిటీ మెంబర్లు, త్రీటౌన్ ఎస్ఐ మన్మథవిజయ్‌తో కలిసి ఈ సంఘటన ఎప్పుడు, ఎలా జరిగింది, ఎవరు చేశారు, ఎందుకు చేశారన్న దానిపై ఆరా తీశారు. ర్యాగింగ్ వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగితే తమకు తెలియజేయాలన్నారు. ర్యాగింగ్‌కు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




సమీక్ష నిర్వహిస్తున్న దృశ్యం

# రబీ పంటలను డిసెంబర్ 15లోగా ఇన్సూరెన్స్ చేయించాలి

## – అగ్రికల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రాష్ట్రంలో రబీ కాలంలో జీడి మామిడి పంటలు నవంబర్ 15లోగా, రాయలసీమ ఇతర ప్రాంతంలో మిగిలిన పంటలు డిసెంబర్ 15లోగా ఇన్సూరెన్స్ చేయించాలని, కౌలు రైతులందరికీ సీసీఆర్ కార్డులను మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. గురువారం విజయవాడ నుంచి స్పెషల్ చీఫ్ సెక్రటరీ పంటల బీమా అంశంపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్తుతం రబీ కాంలో ఉన్న పంటలన్నీ ఇన్సూరెన్స్‌చేయించాలని ఆదేశించారు. అవసరమైన రైతులకు సీసీఆర్ కార్డులను వెంటనే మంజూరు చేయించాలన్నారు. కౌలు రైతులకు ఇన్సూరెన్స్ వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, జాయింట్ కలెక్టర్ బి.నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సీపీవో హిమప్రభాకర్‌రాజు, జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, హార్టికల్చర్ అధికారి రామాంజనేయులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

## కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది: ఎమ్మెల్యే

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. గురువారం తన కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే అందజేశారు. ఆమె మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, వార్డు నాయకులు చరణ్‌యాదవ్, బీసన్న, శ్రీనివాసులు, సుంకన్న, రవి, సతీష్ పాల్గొన్నారు.



## హాస్టళ్లు తనిఖీ

**కర్నూలు లీగల్, మేజర్‌న్యూస్:** నగరంలోని సాంఘిక సంక్షేమ వెనుకబడిన తరగతి, షెడ్యూల్ కులం, గిరిజన హాస్టళ్లను గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి తనిఖీ చేశారు. హాస్టళ్లలోని పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని, వాటిని పరిష్కరించేందుకు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## నేడు నగర పాలక సర్వసభ్య సమావేశం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థ పాలకవర్గ సభ్య సమావేశం శుక్రవారం జరుగనుంది. ఉదయం 11గంటలకు నూతన కౌన్సిల్ హాల్‌లో మేయర్ బి.వై.రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గౌరు చరితారెడ్డి, బొగ్గుల దస్తగిరి, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు సమావేశానికి హాజరు కానున్నారు. సమావేశంలో ఏడు తీర్మానాలు, పలు అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. చివరిగా జూలై 15న సర్వసభ్య సమావేశం జరిగింది.

## నాయీబ్రాహ్మణులకు చోటు కల్పించడం హర్షణీయం



మాట్లాడుతున్న విజయకుమార్

**కర్నూలు రూరల్, మేజర్‌న్యూస్:** ఆలయ కమిటీల్లో నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించడం హర్షణీయమని నాయీ బ్రాహ్మణ సవితా సమాజం రాష్ట్ర ప్రధనా కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పాలకవీటి విజయకుమార్ అన్నారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆలయాల పాలకవర్గంలో 15సభ్యుల నుంచి 17సభ్యులుగా పెంచేలా జీవోను సవరణ చేసి నాయీబ్రాహ్మణుల నుంచి ఒకరిని పాలక కమిటీలో నామినేటెడ్ చేసేందుకు శాసనసభలో మంత్రివర్గం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి నాయీబ్రాహ్మణులు హర్షం వ్యక్తంచేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తుందన్నారు. నాయీబ్రాహ్మణులంతా తెలుగుదేశం పార్టీ వెంటే ఉంటారన్నారు.

## ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఓ ఆకస్మిక తనిఖీ



**ఆస్పరి, మేజర్ న్యూస్:** ఆధార్ సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ గీతావాణి పేర్కొన్నారు. గురువారం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, ఈనెల 25నుండి గ్రామ సచివాలయ కేంద్రాల్లో ఆధార్ క్యాంపులన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన ఆధార్ కార్డులు, ఎన్రోల్, బయోమెట్రిక్ అప్డేట్, ఆధార్ కార్డుల్లో మార్పులు, చేర్పులు వంటి సమస్యలను ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, ఆధార్ సమస్యలను పరిష్కరించాలని ఎంపిడిఓ సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ ఎస్.ఐగా బి.టి వెంకటేశ్వర్లు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్:** ఉయ్యాలవాడ ఎస్.ఐగా బి.టి వెంకటేశ్వర్లు గురువారం బాధ్యతలు చేపట్టారు ఇక్కడ పని చేస్తున్న రామాంజనేయ రెడ్డిని జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వి.ఆర్.కు పంపించినట్లు సమాచారం




## కుక్కల దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలు



గాయపడ్డ ప్రభుదేవా

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** వీధి కుక్కల దాడిలో విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన మండలం లోని తోడేండ్లపల్లె గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.తోడేండ్లపల్లె గ్రామానికి చెందిన 4వ తరగతి విద్యార్థి ప్రభుదేవ ఇంటి నుండి పాఠశాలకు వెళుండగా మార్గ మధ్యంలోని రోడ్డుపై సుమారు 5 కుక్కలు ఒకే సారి దాడి చేశాయి. ఈ దాడిలో విద్యార్థి ప్రభుదేవకు శరీరంపై, కుడి కాలి తోడపై తీవ్ర రక్త గాయాలయ్యాయి. దాడిని గమనించిన గ్రామస్తులు కుక్కలను తరిమి కొట్టి ప్రభుదేవను కాపాడారు. 10 రోజల క్రితం మరోక విద్యార్థిపై కూడా కుక్కలు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ కుక్కల దాడికి భయపడి చిన్నారులు, విద్యార్థులు పాఠశాలకు వెళ్ళటానికి భయపడుతున్నారని వారి తల్లిదండ్రులంటున్నారు. రాత్రనక, పగలనక గ్రామాల్లోని ప్రధాన వీధులు, రోడ్లపై పదుల సంఖ్యలో కుక్కలు గుంపులు, గుంపులుగా సంచరిస్తు, రోడ్లపై కాలి నడకన వెళ్ళే చిన్నారులు, మహిళలు, వృద్ధులపై, ద్విచక్ర వాహనాలలో వెళ్ళే యువకులు, వ్యక్తులపై ఒకే సారి ముకుమ్మడిగా దాడికి దిగుతున్నాయి. దీంతో కుక్కల దాడిలో గాయపడిన వారు భయభ్రాంతులకు గురౌతున్నారు. సంబంధిత పంచాయితీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బెల్లం పట్టివేత

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** నాటు సారా తయారీకి ఉపయోగించే 1120 కేజీల బెల్లం తో పాటు 30 లీటర్ల నాటుసారాను గురువారం పట్టుకున్నట్లు ఎస్సై సునీల్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు నాటు సారా, సారా తయారీకి ఉపయోగించే బెల్లం అమ్మకము పై సమాచారము మేరకు మండల పరిధిలోని గుమ్మితంతాండ లో ఎస్సై వారి సిబ్బందితో కలిసి దారుణ నిర్వహించగా లోకనాయక్ సన్నాఫ్ తవురే నాయక్ దగ్గర నుండి 30 లీటర్ల నాటు సారాయి తో పాటు 1120 కేజీల నాటు సారా కి ఉపయోగించే బెల్లాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. నాటు సారా తయారుచేసిన అక్రమ రవాణా అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## నిట్రవట్టిలో గ్రామసభలో ఉద్రిక్తత

### గ్రామసభ సమాచారం ఇవ్వలేదంటూ సర్పంచ్ అధికారులపై ఆగ్రహం

**హాలహర్వి, మేజర్‌న్యూస్:** హాలహర్వి మండలంలోని నిట్రవట్టి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఉద్రిక్తత చోటు చేసుకుంది.తనకు సమాచారం ఇవ్వకుండా రీ సర్వేపై గ్రామ సభ ఎలా నిర్వహిస్తారని సర్పంచ్ విజయమ్మ,గ్రామ నాయకులు గాదిలింగప్ప లు అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే రీ సర్వేలో తప్పులు తడకలుగా ఉన్నాయని రైతుల మధ్య తగాదాలు సృష్టించడానికి అధికారులు, విఆర్వో లు ఇష్టానుసారంగా ఆన్ లైన్ నమోదు చేశారని అన్నారు.రైతుల భూముల సర్వే నంబర్ లలో తప్పులు నమోదు చేసి మరోపక్క ఎంజాయ్ మెంట్ అంటూ పొలాల హద్దులను చెరపి రైతుల మధ్య గొడవలు సృష్టించారని అన్నారు.గ్రామస్థులు అందరూ అధికారులపై ఆగ్రహం చెందడంతో మరొకసారి పొరపాట్లు జరగకుండా చూస్తామని గ్రామస్థులకు సూచించారు. కార్యక్రమంలో డిటి.బ్రహ్మయ్య,విఆర్వో రమేష్,లింగప్ప,వీరేష్,సర్వేయర్ రాఘవేంద్ర స్వామి,గ్రామస్థులు పాల్గొన్నారు.

## 10వేల లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**అవుకుమేజర్,న్యూస్ః** బనగానపల్లె నియోజకవర్గ పరిధిలోని అవుకు మండలం కొండమనాయునిపల్లె , పిక్కిలిపల్లె తాండా గ్రామాలలో విస్తృత దాడులు నిర్వహించి 10వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు నంద్యాల జిల్లా అసిస్టెంట్ సూపరిన్‌డెంట్ రాముడు తెలిపారు. గురువారంనాడు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ రాముడు ఆధ్వర్యంలో నంద్యాల డి.టి.ఎఫ్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మన్‌దాస్ , వారి సిబ్బంది కోవెలకుంట్ల ఎస్.ఐ ప్రవీన్ వారి సిబ్బంది మరియు బనగానపల్లె ఎస్.ఐ కమలాకర్ వారి సిబ్బందితోపాటు ఈ దాడులను నిర్వహించడం జరిగిందని ఈ దాడుల్లో 10వేల లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ దాడులు ఇప్పటితో ఆగవని నిర్విరామంగా దాడులను నిర్వహిస్తామని వారు తెలిపారు.

# ప్రజలు ఇచ్చిన అర్జీలకు జవాబుదారిగా ఉంటాం

### – ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ
### – అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే



**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోవడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. మండల కేంద్రమైన ఉయ్యాలవాడలో గురువారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి నెల లేదా మూడు నెలలకోసారి కానీ ఈ విధంగా కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రజా సమస్యలను తెలుసుకుంటామన్నారు. అలాగే ప్రజలు ఇచ్చిన అర్జీలకు ప్రతి శాఖ వారితో మాట్లాడి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రుద్రవరంలో కురిసిన భారీ వర్షానికి దాదాపు 1000 ఎకరాల్లో వరిపంట నష్టం జరిగిందని ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు, ముఖ్యమంత్రి కార్యాలయానికి సమాచారం ఇచ్చామన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునేలా చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 113 దరకాస్తులు వచ్చినట్లు ఎంపిడిఒ తెలిపారు.

### వెలుగు ఎపిఎంపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఉయ్యాలవాడ మండల ఎపిఎంగా పని చేస్తున్న దాసన్న ఈ కార్యక్రమానికి గైర్హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాను స్వయంగా వచ్చి ఏర్పాటు చేసిన సమావేశానికి కూడా రాలేనంత బిజిగా ఉన్నారా అని వెలుగు సిసి గంగన్నను ప్రశ్నించారు. ప్రజలకు జవాబుదారిగా ఉండి ఉద్యోగాలు చేసే వారు మాత్రమే ఇక్కడ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తేదేపా మండల కన్వీన ర్ బోరెడ్డి రాజశేఖర్ రెడ్డి, బోరెడ్డి నర్సిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కూడాల నారాయణ రెడ్డి, గోవిందపల్లె దస్తగిరి రెడ్డి, మోహన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాసులు, ఎంపిడిఒ ఉమామహేశ్వరరావు, ఎస్.ఐ బి.టి వెంకటేశ్వర్లు, ఈ.ఒ.ఆర్డీ వెంకటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇళ్ళ నిర్మాణాలను వేగవంతం చేయండి



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఉపాధి హామీ కింద లేబర్ మొబిలైజేషన్ పెంచాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఏపీఓలను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాలు, గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ జనార్ధన్‌రావు, హౌసింగ్ ఈఈ హరిహరగోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేబర్ మొబిలైజేష్‌లో దొర్నిపాడు, మిడుతూరు, జూపాడుబంగ్లా, బేతంచెర్ల, నందికొట్కూరు మండలాలు పూర్తిగా వెనుకబడి ఉన్నాయని శుక్రవారం సాయంత్రం తన చాంబర్‌కు రావాలని సంబంధిత ఏపీఓలను కలెక్టర్ ఆదేశించారు. పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026 సీసీ రోడ్లకు వర్క్ ఐడి వారీగా పెండింగ్‌లో ఉన్న వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి మండలానికి 1000 చొప్పున 28 మండలాలకు 28వేల సోక్‌పిట్ల నిర్మాణాలకు కేవలం 308మాత్రమే ప్రతిపాదనలు వచ్చాయని కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. 850పశువుల షెడ్ల నిర్మాణాలకు 268షెడ్లకు మాత్రమే పరిపాలన ఉత్తర్వులు మంజూరు చేశామని మిగిలిన వాటికి ప్రతిపాదనలు పంపిస్తే ఉత్తర్వులు మంజూరు చేస్తామన్నారు. ప్రతి గ్రామ సచివాలయానికి ఒకటి చొప్పున రూఫ్ వాటర్ హార్వేస్టింగ్ వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని ఏపీఓలను ఆదేశించారు.

# బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి

## – సీనియర్ సివిల్ జడ్జి యంగన నారాయణ


విద్యార్థులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

**కోసిగి మేజర్ న్యూస్:** విద్యార్థులు తమ ఉన్నతమైన శిఖరాలకు ఉన్నతమైన స్థానాల్లో ఎదగాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని ఆదోని సివిల్ సీనియర్ జడ్జి నారాయణ అన్నారు. గురువారం ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ను ఆయన తనిఖీచేశారు. హాస్టల్ స్థితిగతులను ఆహారంను పరిశీలించారు. అలాగే విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. పిల్లలు తమ భవిష్యత్తును భాగుచేసుకోవాలంటే మంచి మార్గంలో నడువాలని సూచించారు. చెడు అలవాట్లకు బానిసకాకుండా బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్య సమాజంలో గౌరవప్రదమైన స్థానం ఇస్తుందని, ఉన్నతమైన చదువులు చదువుకోవాలంటే ఒక లక్ష్యంతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలిగి గురువులను, చిన్నాపెద్దలను గౌరవిస్తూ మంచిగా చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్ఐ చంద్రమోహన్, కానిస్టేబుల్ వలి పాల్గొన్నారు.

# రామ్‌కో సిమెంట్ 39వ గనుల భద్రతా వారోత్సవాలు



**కొలిమిగుండ్లమేజర్,న్యూస్:** 39వ గనుల భద్రతా వారోత్సవాలు రాంకో సిమెంట్స్‌కు సంబంధించిన సున్నపురాయి గనులలో 21.10.2024 నుండి 27.10.2024 వరకు నిర్వహిస్తున్న సందర్భంగా గురువారంనాడు మైన్స్ ఇన్స్పెక్షన్ ముగింపు కార్యక్రమం న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ హైదరాబాద్ రీజియన్ – 3 శ్రీ జ్ఞానేశ్వర్ ముఖ్య అతిధిగా పాల్గొని రాంకో యాజమాన్యం వారు మైన్స్‌లో పాటిస్తున్నటువంటి భద్రత నియమాలను ఉత్తమంగా ఉన్నాయని యాజమాన్యం వారిని అభినందించినారు. ఈ సందర్భంగా మైన్స్ సేఫ్టీ ఆడిట్ టీం సభ్యులు శ్రీ వై సైదులు, శ్రీ ఆర్. వినోద్ కుమార్, యు.వి రావు, (ఇండియా సిమెంట్) కె. ప్రసాద్ (టిఎస్ఎండిసి ఓరియంట్ సిమెంట్స్) బి. కేశవ రెడ్డి (పెన్నా సిమెంట్స్), శ్రీ ఎ. సుభాస్ (డెక్కన్ సిమెంట్స్) 223.10.2024 మరియు 24.10.2024న ది రాంకో సిమెంట్స్ లిమిటెడ్ కొలిమిగుండ్ల వారి మైన్స్‌ను పరిశీలన చేసి రాంకో యాజమాన్యం వారు మైన్స్‌లో తీసుకుంటున్న భద్రతల నియమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాంకో సిమెంట్స్ ప్రెసిడెంట్ రెడ్డినాగరాజు, మైన్స్ హెచ్.ఒ.డి అజ్మల్ అహ్మద్, జి.ఎం రవి కుమార్ అతిధులుగా పాల్గొని కంపెనీ వారు రోజువారి పనులలో పాటిస్తున్న భద్రతా చర్యలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైన్స్ ఉద్యోగులు, ఫ్యాక్టరీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు , కొలిమిగుండ్ల పరిసరాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేశారు.

# తడకనపల్లి, బస్తిపాడు గ్రామాలలో ఆధార్ ఎన్రోల్మెంట్




**కల్లూరు మేజర్ న్యూస్ :** ఎంపీడీవో జిఎన్ఎస్ రెడ్డి ఆదేశాల మేరకు తడకనపల్లె,బస్తీపాడు గ్రామ సచివాలయాలలో ఆధార్ ఎన్రోల్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.కౌసల్య, రాజశేఖర్ మాట్లాడుతూతడకనపల్లె 4 ఎన్రోల్మెంట్,బస్తిపాడు 17 ఎన్రోల్మెంట్, పేర్కొన్నారు. 21ఆధార్ ఎన్రోల్మెంట్స్ జరిపినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ షేక్ సాహెరబీ,ఎంపీటీసీ మధుసూధనమ్మ,విఒ అధ్యక్షురాలు షేక్ జుబేదాబీ,టీడీపీ నాయకులు షేక్ షఫీ, షేక్ హుస్సేన్,షేక్ మహబూబ్ భాష,షేక్ సలాం,సచివాలయం పంచాయతీ సెక్రటరీలు షేక్షావలి,భార్గవి,రోహిణి, ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాను క్రీడల్లో అగ్రగామిగా నిలపాలి

## – జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఫిరోజ్


కబడ్డీ, బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలను ప్రారంభిస్తున్న ఎన్ఎండి ఫిరోజ్, డాక్టర్ రామకృష్ణారెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాల ఎన్‌జిఓ కాలనీలో ఉమ్మడి కర్నూలు జిల్లాస్థాయి అండర్–17/14 బాలబాలికల కబడ్డీ, స్థానిక నంది అకాడమీ ఇండోర్ స్టేడియంలో అండర్ బాలబాలికల షటిల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉమ్మడి కర్నూలు జిల్లా పరిధిలోని 14 నియోజకవర్గాల నుంచి దాదాపు వెయ్యి మంది క్రీడాకారులు ఈ ఎంపికకు హాజరయ్యారు. జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఎంపిక పోటీలకు టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్, రాష్ట్ర ఫిజికల్ ఎడ్యుకేషన్ భానుమూర్తి రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి, శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ సుధాకర్, ఏపీ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ గౌరవాధ్యక్షులు సుధాకర్, రాష్ట్ర అధ్యక్షులు ఏపీ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు శంకర్, 19వ వార్డు పొన్నాపురం కాలనీ ఇన్‌చార్జి సీనియర్ కబడ్డీ క్రీడాకారులు షేక్ మున్నా, న్యాయవాది బాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు చలపతి, మాజీ కౌన్సిలర్ మిద్దె హుశేని హాజరయ్యారు. ఈసందర్భంగా ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడాకారులు చక్కటి ప్రతిభ చూపి జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్రస్థాయిలో నంద్యాల పేరును ఇనుమడింప చేయాలని కోరారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఎంపిక పోటీలు నిర్వహించబడ్డాయి. శ్రీనాథ్ మాట్లాడుతూ దివంగత మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి కుమార్తె సుజల క్రీడాకారులకు భోజన వసతి కల్పించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో నాగరాజు, ప్రభాకర్, రవికుమార్, ఖలీల్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి : డీఎస్పీ


ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మొక్కలు నాటుతున్న దృశ్యం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని డిఎస్పి రామాంజి నాయక్, సిఐలు సురేష్ కుమార్ రెడ్డి, ఓబులేసులు అన్నారు. గురువారం పోలీసు అమర వీరుల దినోత్సాన్ని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎస్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో పోలీసులతో పాటు పలువురు రక్తదానం చేయగా ఆసుపత్రి ఆవ రణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డిఎస్పీ, సిఐలు మాట్లాడుతూ సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగస్వాములై తమకు తోచిన సహాయాన్ని అందిస్తు సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. శాంతి భద్రతలను కాపాడడం, ప్రజలకు రక్షణ కల్పించడంతో అంకితభావంతో పనిచేసి అశువులు బాసిన ఎందరో పోలీసు వీరులు ఉన్నారని, వారి త్యాగాలు మరువలేనివని అన్నారు. అలాంటి వారిని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోని సమాజాభివృద్ధికి తోడ్పడాలన్నారు. పోలీసు ఉద్యోగమంటే కేవలం జీతానికి పనిచేసేది కాదని, ప్రజా రక్షణంలో రాత్రనక పగలనక భార్యపిల్లలను వదిలి కత్తిమీద సాములా పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తు ప్రజా సేవలో పోలీసుల కృషి ఎంతో ఉందని పోలీసులే లేకపోతే సమాజం అస్థవ్యవస్థంగా మారుతుందని, సమాజ శ్రేయస్సుకోసమే ప్రజలకు భటుడిగా నియమింపబడ్డ ఏకైక వ్యక్తి పోలీసు అని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమర వీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పోలీసులకు సహకరించడం సమాజ శ్రేయస్సులో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయుడు, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్లు, టిబి సూపర్‌వైజర్ మస్తానయ్య, పోలీసులు అమీర్, షేక్షావలి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తాం

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** భూ సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించి పరిష్కరిస్తామని తాసిల్దార్ విద్యాసాగర్ అన్నారు. గురువారం కేతవరం గ్రామంలో రెవెన్యూ సదస్సులపై గ్రామసభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గ్రామ సర్పంచ్ గోవర్ధన్ పాల్గొన్నారు. రైతులతో మాట్లాడుతూ వారి సమస్య లను అర్జీల రూపంలో ఇవ్వా లని వాటిని పరిశీలించి రెవెన్యూ పరంగా పరిష్కారం చూపెడతామని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ మండల కార్యదర్శి నాగన్న గ్రామస్తులతో కలిసి తాసిల్దార్ వినతి పత్రం అందజేసి తాసిల్దార్‌తో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రి సర్వే పేరుత అనేక మంది రైతుల భూములు ఎక్కువ తక్కువ రావడంతో రైతులు తీవ్ర ఆందోళన గురయ్యారని అదేవిధంగా పేద ప్రజలు 15 సంవత్సరాలుగా బాగు చేసుకున్న భూములకు పట్టా పాస్ బుక్కులు మంజూరు చేయాలని అన్నారు. రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ షర్మిలారెడ్డి మండల సర్వేర్ శంకర్ మాణిక్యం ఈ గ్రామ సర్పంచ్ గోవర్ధన్ విఆర్ఓ నాగరాజు పంచాయతీ కార్యదర్శి విలేజి సర్వేర్లు గ్రామ టిడిపి నాయకులు నాగేశ్వర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

### పొలాలకు వచ్చి సర్వే నిర్వహించి

# సమస్యలు పరిష్కరిస్తాం : కలెక్టర్


గోనెగండ్ల మండలం కున్నూరులో ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరిస్తున్న కలెక్టర్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** రీసర్వేలు జరిగిన గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నాము అలాగే అవసరం అయితే పొలాలకు వచ్చి సర్వే చేసి అక్కడే మీ భూ సవ స్యలను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ పీ. రంజిత్ బాషా అన్నారు. గురువారం గోనెగండ్ల మండల పరిధిలోని కున్నూరు గ్రామంలో గ్రామ సభ కు కలెక్టర్ రంజిత్బాషా, సబ్ కలెక్టర్ మౌర్యభరద్వాజ్ హజరయ్యారు. గ్రామ సభలో ప్రజలు ఇచ్చే వినతి పత్రాలను వారు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కున్నూరు గ్రామంలో రీ సర్వే పూర్తి అయినప్పటికీ రీసర్వేకు సంబందించి కొన్ని సమస్యలు ఉన్నట్లు మాకు తెలియడంతో గ్రామ సభ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి సోమవారం భూ సమస్యలు ఉన్న రైతులు కర్నూలు కలెక్టర్ కార్యాయలంకు రాకుండ ఆయా గ్రామాలలోనే సమస్యలు పరిష్కరించే విదంగా ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నమని ఈ సభలలో సబ్ కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్, సర్వేయర్ లాంటి అధికారులు పాల్గొని రైతుల సమస్యలను పరిష్కరిస్తారన్నారు. భూములు సాగు చేసుకుంటున్న వారి వివరాలను అన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నట్లు ఆయన తెలిపారు. భూమి విస్తీర్ణంలో కొంత మందికి ఎక్కువ మరి కొంత మందికి తక్కువ వచ్చింది ఆ సమస్యలను కూడా పరిష్కరిస్తామన్నారు. అవసరం అం మైఅతే ఫీల్డ్ కు వెళ్లి సమస్యలను పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కౌంటర్లను పరిశీలిస్తు అవసరం అనుకుంటే మరిన్ని కౌంటర్లు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. కున్నూరు గ్రామ సర్పంచ్ గ్రామంలో సీసీరోడ్లు, డ్రైనేజి లేవని వాటికి నిధులు విడుదల చేయాలని కోరగా అందుకు కలెక్టర్ స్పందించి నిధులు విడుదల చేస్తావ ఉన్నారు. అనంతరం గ్రామంలోని సచివాలయం ను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడి రికార్డులను పరిశీలించారు. ఎవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుక ఉన్నారు. ప్రజలకు ఎప్పటి కప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, సర్వే ఏడీ మునికన్నన్. తహసీల్దార్ కుమారస్వామి సిబ్బంది పాల్గున్నారు.


ఈవోకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేస్తున్న దాతలు

మహానంది క్షేత్రానికి

# 2.10 ఎకరాల పొలం, గృహం విరాళం

– రూ.2 కోట్లకు పైబడిన స్థలం విలువ


దాతలకు జ్ఞాపికను అందజేస్తున్న ఈవో

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రానికి దాదాపు రూ.2 కోట్లకు పైబడిన పొలం, స్థలాన్ని విరాళంగా అందజేశారు. గురువారం మహానంది మండలం గోపవరం గ్రామానికి చెందిన విశ్రాంత లెక్చరర్ రాజు, శకుంతల దంపతులు ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డికి 2.10 ఎకరాల భూమి, 5 సెంట్ల స్థలంలో ఉన్న ఇంటిని దేవస్థానానికి విరాళంగా అందజేస్తున్నట్లు రిజిస్ట్రేషన్ పత్రాలను ఈవోకు అందజేశారు. ముందుగా దాతను ఆలయ మర్యాదలతో గౌరవంగా ఆహ్వానాన్ని పలికారు. అనంతరం క్షేత్రంలో వెలసిన శ్రీ కామేశ్వరీ సమేత మహానందీశ్వర స్వామి వార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అభిషేక మండపంలో గోపవరం గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 528 నందు ఉన్న పొలం గ్రామంలోని ఇంటి స్థలం యొక్క దస్తావేజులను ఈవోకు అందజేశారు. దాతలను వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతు శర్మ, ఆంజనేయ శర్మల వేదమంత్రాలతో ఆశీర్వదించగా దాతలకు ఈవో జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, శ్రీనివాసులు, నాగమల్లయ్యలు పాల్గొన్నారు.

నేటి నుంచి

## రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు




**పాణ్యం , మేజర్ న్యూస్:** మండలంలోని ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నుంచి మూడు రోజులపాటు రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలు ప్రారంభమవుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ కర్నూలు ఉమ్మడి జిల్లా ఎస్పి అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం కళాశాల మైదానంలో జరగబోయే రగ్బీ పోటీల ఏర్పాట్లను ఆయన తో పాటు ముంబాయికి చెందిన జాతీయ రగ్బీ కాంపిటీషన్ మేనేజర్ వికాస్ చౌరాసియా, టెక్నికల్ మేనేజర్ నోయల్ మాథ్యూస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, అస్మిత రగ్బీ ఇండియా, ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు జరిగే ఈ పోటీలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల విద్యార్థులు పాల్గొంటా రన్నారు. 25న ఉమ్మడి జిల్లాలోని 14 పాఠశాలకు చెందిన 160 మంది 26న 13 పాఠశాల కళాశాలకు చెందిన 150 మంది 27న రాష్ట్రంలోని 13 డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు 150 మంది పాల్గొంటారన్నారు. విజేతలకు ప్రైజ్ మనీ కింద రూ. లక్ష రూపాయలు బహుమతిగా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల మైదానంలో పోటీలో ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా మహిళలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. పోటీలకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత, రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి లు హాజరవుతున్నట్లు తెలిపారు. మహిళలను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఆర్జీఎం కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు వెంకట్, నాయక్, మంజుల, చంద్రారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్య రాజ్య సమితికి భారత ప్రతినిధిగా

## ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం



**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి ఐక్యరాజ్యసమితికి భారత ప్రతినిధిగా మరో గౌరవ ఆతిథ్య ఆహ్వానం అందింది. 79వ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ సమావేశాలు అమెరికా దేశం న్యూయార్క్ నగరంలో నవంబర్ నెలలో 18 నుంచి 22వ తేదీ వరకు జరుగనున్నాయి. న్యూయార్క్‌లో జరిగే ఐక్యరాజ్యసమితి సమావేశంలో మన భారత దేశం తరపున బైరెడ్డి శబరికి అవకాశం కల్పించారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా మాట్లాడేందుకు అవకాశం కల్పించిన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర ఐటి మంత్రి నారా లోకేష్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారతదేశం, ఆంధ్రప్రదేశ్ గర్వించే విధంగా అంతర్జాతీయ వేదికలపై నడుచుకుంటానని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి గురువారం చెప్పారు.

## భూ రీ సర్వే సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**తహశీల్దార్ ఆంజనేయులు**




**కల్లూరు మేజర్ న్యూస్ :** రీ సర్వే సమయంలో వచ్చిన భూ సమస్యలను పరిష్కరించేందుకే సదస్సులను నిర్వహిస్తున్నామని మండల తాసిల్దార్ కే ఆంజనేయులు తెలిపారు. గురువారం మండల పరిధిలోని తడకనపల్లె గ్రామంలో ఆంధ్రప్రదేశ్ భూ రీ సర్వే ప్రాజెక్టు కార్యక్రమాన్ని మండల సర్వేయర్ శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కె ఆంజనేయులు మాట్లాడుతూ భూమి సర్వే సమస్యలపై మొత్తం 147 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. భూ విస్తీర్ణ సమస్యలపై 73 మంది, జాయింట్ ఎల్పిఎం సమస్యపై 62 మంది, మ్యుటేషన్ సమస్యపై 8 మంది, ఇంకోటి పేరు మార్పు చేయడానికి ముగ్గురు క్లాసిఫికేషన్ మార్పుకు ఒకరు దరఖాస్తు చేసుకున్నారని తాసిల్దార్ తెలిపారు కార్యక్రమంలో గ్రామ సర్పంచి షేక్ సాహెరాబీ, ఎంపీటీసీ మదుసుధనమ్మ, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు షేక్ జుబేదాబీ, టీడీపీ నాయకులు షేక్ షఫీ, షేక్ హుస్సేన్, షేక్ మహబూబ్ భాష, షేక్ సలాం, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## జెడిపిలో 4 టీఎంసీల నీటిని ఎందుకు నిల్వచేయడం లేదు

**జడ్పీటీసీ రఘునాథ్ రెడ్డి**



**కోడుమూరు, మేజర్ న్యూస్:** కోడుమూరు మండల సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ సమావేశ భవనంలో ఎంపీపీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జడ్పీటీసీ రఘునాథ్ రెడ్డి జీడీపీ ప్రాజెక్టు లో 4 టీఎంసీల ఎందుకు నిల్వ చేయడం లేదని ఇరిగేషన్ అధికార్లను ప్రశ్నించారు. జేడీపీ సామర్థ్యాన్ని అధికారులు విస్మరించడం వల్లనే దిగువ ప్రాంతాల్లోని ప్రజలకు త్రాగునీరు, రైతులకు సాగునీరు అందడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువన వున్నవారు నీటి చౌర్యం చేస్తున్న, ఇతర ప్రాంతాలకు తరలించుకొని పోతున్న దిగువన వున్నవారికి అధికారులే తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ సమావేశం లో ఎంపిడిఓ రాముడు, యన్ఆర్ఇజి యస్ మోదీన్, వెలుగు ఏపీయం సుబ్బయ్య, కార్యదర్శి అజయ్ భాస్కర్, సీడీపీఓ వరలక్ష్మి, సర్పంచు లు, ఎంపీటీసీ లు ప్రభుత్వ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలను కలెక్టర్ ఆకస్మిక సందర్శన

**కోడుమూరు, మేజర్న్యూస్:** కోడుమూరు ప్రభుత్వ వైద్యాశాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. రోజుకు ఎన్ని ఓపీ లు వస్తున్నాయని సిబ్బందిని అడిగారు. అదేవిధంగా ఇక్కడ సరైన వైద్యం అందుతుందా అని పేషంట్లను అడిగారు. ఓ పేషంట్ కేస్షీట్ ను పరిశీలించి ఈ పేషంట్ కు ఏ రకమైన వైద్యాన్ని అదిస్తున్నారని వైద్యులని ప్రశ్నించారు. ప్రసూతి వార్డులో మహిళలని ఏమైనా సమస్యలు ఉన్నాయా ఆసుపత్రిలో సిబ్బంది సకాలంలో వుంటున్నారా అని వాకబ్ చేసారు. తల్లీ బిడ్డ, అంబులెన్స్ లకు పచ్చబోర్డ్ లు ఎందుకున్నాయని, వాటికి వైట్ బోర్డులు ఉండాలి కదా అన్నారు. ఫార్మసీ అరబిందో కంపెని పచ్చబోర్డ్ లను అందిస్తుందన్నారు. ఆసుపత్రి లో వైద్యులు అందిస్తున్న విధానానికి సంతృప్తి వ్యక్తం చేసారు. ట్రైనింగ్ కలెక్టర్ కళ్యాణి,అసిస్టెంట్ ఆర్ డి ఓ ప్రవీణ్ కుమార్,ఎంపీడీఓ రాముడు, డీటీ రామాంజనేయులు సీడీపీఓ వరలక్ష్మి, వి ఆర్ ఓ లు నారాయణ, పరమేష్, ఎల్లప్ప,ఆసుపత్రి సూపరిండెంట్ నాగరాజు,కార్డియాలజీ వైద్యులు కేదరినాథ్ గౌడ్, పుష్పలత, శ్రీ హరి, పెద్దయ్య,తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ సంఘాలపై మాత్రమే ఫిర్యాదు చేశాము

– ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బిజ్జం సుబ్బారెడ్డి

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** నకిలీ విద్యార్థి సంఘాలు నకిలీ విలేకరులపై కలెక్టర్ కు, ఎస్పీకి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరికి ఫిర్యాదు చేశామని ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి తెలిపారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అధికారులు, ఎంపీ సానుకూలంగా స్పందించి పాఠశాలలకు రక్షణ చర్యలు కల్పిస్తామని భరోసా ఇచ్చారని చెప్పారు. విద్యాప్రమాణాల కోసం పాటుపడుతూ ఉన్నత భావాలు కలిగి గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాలకు, విలువలు పాటించే విలేకరులకు వ్యతిరేకం కాదని విజ్ఞతతో ఆలోచించాలని కోరారు. మేము నకిలీ సంఘాలపై మాత్రమే ఫిర్యాదు చేశామని తెలిపారు. విద్యార్థి సంఘాల ముసుగులో వయసు మీరినప్పటికీ నాయకులుగా కొనసాగుతూ దురలవాట్లకు గురై దందాలకు పాల్పడి నానా దుర్భాషలాడుతున్న వారిపై భయభ్రాంతులకు గురిచేస్తున్న వ్యక్తులపై ఫిర్యాదు చేశామన్నారు. విలేకరుల ముసుగులో అర్హత లేని వారొచ్చారని, జర్నలిజం విలువలు కాలరాస్తున్నారని వారివల్ల ప్రతిభావంతులైన ఉన్నత విలువలున్న జర్నలిస్టులకు గుర్తింపు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక బాధ్యత లేని కొంతమంది కష్టపడకుండా జీవనం కొనసాగిస్తూ గ్రూపుగా ఏర్పడి వారి విచ్చలవిడితనం కోసం ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను, కస్తూరిబా పాఠశాలలను, సంక్షేమ హాస్టల్ వార్డెన్స్‌ను, కళాశాల యాజమాన్యాలను, ఆసుపత్రులను, హోటల్ యజమానులను, మెడికల్, మాల్ షాపింగ్ యాజమాన్యాలను, రియల్ ఎస్టేట్ రంగాలను, చివరకు ప్రభుత్వ అధికారులను కూడా లక్ష్యం చేసుకుని ధనార్జనే ధ్యేయంగా బ్లాక్‌మెయిల్ చేస్తూ వేధిస్తూ జీవనం సాగించే వారిపై ఫిర్యాదు చేశామన్నారు. సామాజిక స్పృహ కలిగి నిరంతరం విలువ కోసం పాటుపడే మీరే నకిలీలను బయటపెట్టాలని గుర్తింపు పొందిన విద్యార్థి సంఘాల నాయకులు, జర్నలిజం సంఘాల నాయకులకు కోరారు. ఈమీడియా సమావేశంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి భాస్కర్, ట్రెజరర్ హుశేన్‌బాషాలు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలి

**ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రారంభించిన డి సి సి అధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్**



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలని నంద్యాల డిసిసి అధ్యక్షులు జంగిటి లక్ష్మీ నరసింహయాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నంద్యాల పట్టణంలో నూనెపల్లె బ్రిడ్జి నుండి కంబలూరు పల్లె వెలుగు బస్సులోఎక్కి మహిళలతో మాట్లాడుతూ ప్రయాణిస్తూ కాంగ్రెస్ నాయకులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి,బిజెపి,జనసేన కూటమి మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిందన్నారు.మహిళల ఓట్ల కోసం కూటమి 3 హామీలిచ్చిందన్నారు.అవి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ల సరఫరా,మహా లక్ష్మి పథకం క్రింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు వున్న ప్రతి మహిళలు నెలకు రూ 1500 ఆర్థిక సాయం. పై హామీలను మహిళలు నమ్మి ఎన్డిఎకూటమికి ఓట్లేసారని,కూటమి అధికారంలోకి వచ్చిఅధికారంలోకి వచ్చి 4నెలల 10 రోజులయిందని,ఈ హామీలను అమలు చేయడం కూటమి ప్రభుత్వం మర్చిపోయిందన్నారు.ఈ ప్రభుత్వం ఏరు దాటినంత వరకు ఓడ మల్లన్న, దాటినాక బోడి మల్లన్న అన్నట్లు ప్రవర్తిస్తోంది.కూటమి ప్రభుత్వాన్ని కుంభకర్ణుని నిద్ర నుండి లేపాలని,ఇచ్చిన హామీలను గుర్తు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీఈకార్యక్రమాన్ని చేపట్టినట్లు లక్ష్మీనరసింహ యాదవ్ చెప్పారు. ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని,మిగతా హామీలను వెంటనే అమలు చేయాలని లక్ష్మీ నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు.నంద్యాల, ఆళ్లగడ్డ, శ్రీశైలం, బనగానపల్లె నియోజకవర్గాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేసారు ఈ కార్యక్రమం లో పట్టణ మాజీ అధ్యక్షులు చింతలయ్య సేవాదళ్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాజీ ఉపాధ్యక్షులు బరుగొడ్ల హుస్సేన్ భాష, సైయాద్ ఇస్మాయిల్,ఇబ్రహీం,సి పుల్లయ్య,బాలు యాదవ్ రహిమాన్ భాష,ఆనంద రావు,రెహమాన్ ప్రసాదు,సంజీవ్ కుమార్,జెరవి,శంసూల్,సలీమ్,మహబుబ్‌భాష,ఏ.రఫీ,,గౌస్,అబ్రహం, ఫక్రుద్దీన్,మాలిక్,మభాషా, వెంకటయ్య,శంసూర్, రామచంద్రుడు, కెశ్రీనివాస్‌లు,జిపి.బాలయ్య,శేఖర్‌రెడ్డి,సుధాకర్,బాలన్న పాల్గొన్నారు.

# మహిళలకు జీవనోపాధి కల్పనే ముఖ్యం.. ఏపిఏం రామేశ్వర్

**- మండల మహిళాస్త్రీశక్తి భవన్ లో జనరల్ బాడి మీటింగ్ - హాజరైన పొదుపు గ్రూప్ సభ్యులు**



పొదుపు సంఘాల సభ్యులతో మాట్లాడుతున్న ఏపీఏం. రామేశ్వర్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండలంలో మహిళ స్త్రీశక్తి భవన్ నందు గురువారం మండల సమైఖ్య అధ్యక్షురాలు భాగ్యమ్మ ఆధ్వర్యములో జనరల్ బాడి మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల యాంకర్ పర్సన్ యం. బి.వెంకటస్వామి ముఖ్యులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీఏం. రామేశ్వర్ మాట్లాడుతూ ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి గ్రూప్ సభ్యుల ఉన్నట్లయితే వారి బ్యాంక్ లావాదేవీలు సక్రమంగా వున్నట్లయితే వారికి వెలుగు తరుపున ప్రభుత్వం ఉన్నతి, శ్రీనిధి, బ్యాంక్ లింకేజి, వంటి పథకంల ద్వారా చేయూత నిచ్చి జీవనోపాధి కల్పించే అవకాశం వుంటుంది. అదేవిదంగా ఉల్లాస్ కార్యక్రమము ద్వారా నిరక్షరాస్యులు విద్యా నేర్పే అవకాశం ఉంటుందనీ చెప్పారు. మీ యొక్క పొదుపు గ్రూప్ ల ద్వారా స్రీ ఆర్థికంగా అన్ని రంగాలలో రాణించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని మండల యాంకర్ పర్సన్ యంబి.వెంకట స్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్. ఓబిలు, సిసిలు, అకౌంటెంట్, విబికే లు, పొదుపు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిష్ణగిరి కస్తూరిబా విద్యార్థినీలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

**క్రిష్ణగిరి,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న నెట్‌బాల్ ఆర్చరీ క్రీడా పోటీలలో క్రిష్ణగిరి కస్తూరిబా పాఠశాల విద్యార్థినీలు 14 మంది ఎంపికైయ్యారని ఈ పాఠశాల ప్రిన్స్‌పాల్ పి.చైతన్య శ్రవంతి తెలిపారు. అండర్-14 విభాగంలో నెట్‌బాల్ పోటలలో కె.పల్లవిరెడ్డి,బి.శ్రీలేఖ, అండర్-17 విభాగంలో అంజలి,మమత పాల్గొన్నారని ఆమె తెలిపారు.అండర్-14 విభాగం నుండి ఆర్చరీ పోటీలకు అనుష్క, మల్లిశ్వరీ, అండర్-17 విభాగంలో నుండి స్వాతి ,అనిత,ఇంకా పలువురు విద్యార్థినీలు వివిధ పోటీలలో పాల్గొంటారని ఆమె పెర్కొన్నారు. ఆర్చరీ పోటీలలో పాల్గొనే విద్యార్థినీలు నవంబర్ 1 నుండి 4 వరకు పార్వతీపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు.అలాగే విశాఖపట్నంలో నవంబర్ 8 నుండి తొమ్మిది వరకు నెట్‌బాల్ పోటీలలో ఆ పాఠశాల విద్యార్థినీలు పాల్గొంటారని ఆమె పెర్కొన్నారు.



# ప్రత్యేక నిధులతో మౌలిక వసతులు

**పాములపాడు,మేజర్‌న్యూస్:** పాములపాడు మండల పరిధిలోని తుమ్మలూరు కృష్ణరావుపేట గ్రామాలలోని అంగన్వాడి సెంటర్లలో ప్రత్యేక నిధుల ద్వారా మౌలిక వసతులు కల్పించామని తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో టాయిలెట్ లైట్లు రిపేరీ పనులు చేయించామన్నారు. అలాగే మోటర్ ఏర్పాటుచేసి నీటి ట్యాంకి ఏర్పాటు చేసి కుళాయి కనెక్షన్లు ఇచ్చామన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చిన్న కందుకూరులో ఘనంగా కాలభైరవాష్టమి వేడుకలు



**ఆళ్లగడ్డ ,మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి, కాళికామాత అమ్మవారికి గురువారం కాలభైరవాష్టమి పర్వదినం సందర్భంగా ఆలయ అర్చకులు ఉదయం నుండి శ్రీ స్వామి వారికి విశేష అభిషేకాలను నిర్వహించారు. శ్రీ కాళికామాత అమ్మవారికి కుంకుమార్చన పూజలను నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

# అలగనూరు జలాశయాన్ని పరిశీలించిన కలెక్టర్ రాజకుమారి



అధికారులతో జలాశయాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజకుమారి గనియా

**మిడుతూరు, మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల పరిధిలోని అలగనూరు జలాశయ రిజర్వాయర్ ప్రాజెక్టును నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి గురువారం పరిశీలించారు రిజర్వాయర్ కట్ట తెగిపోవడంతో వీటి మరమ్మతులకు గాను కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 250 మీటర్ల పొడవున కట్ట నిర్మాణానికి 34 కోట్ల నిధులు మరమ్మతులకు ప్రభుత్వం ఆమోదించింది.వీటి నివేదికను పంపాలని ప్రభుత్వం కేసీ కాల్వ అధికారులను ప్రభుత్వం ఆదేశించడంతో అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. గత ఐదేళ్లుగాఏళ్లుగా నీళ్లు నిల్వ చేయవడంతో ఒట్టిపోయిన అలగనూరు జలాశయాన్ని ప్రాధాన్యతా జాబితాలో చేర్చింది.కట్ట కుంగిన ప్రాంతాల్లో మరమ్మతుల పనులు చేసేందుకు 34 కోట్లు అవసరమని అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.కొత్త బండ్ నిర్మాణం చేయాల్సి ఉందని నివేదించారు.పనులు వేగంగా పూర్తి చేస్తే కేసీ కాల్వ పరిధిలో దాదాపు రెండు మండలాలుని ఐదు గ్రామాలకు సాగు తాగునీరు లేక మత్స్యకారులు కూడా ఇబ్బందులు పాలయ్యారు వైసీపీ ప్రభుత్వంలో కరకట్ట కాదు కదా చిన్న నిర్మాణం కూడా చేపట్టలేదని పలువురు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా రెండు కోట్ల మరమత్తులకు ఈరోజు దాదాపుగా 34 కోట్ల ఖర్చు అవుతుందని అధికారులు అంచనావేశారు .వెయ్యి ఎకరాల ఆయకట్టును స్టిరీకరించొచ్చు.పలు గ్రామాలకు మంచినీరు 200 మత్స్య కారుల కుటుంబాల జీవితాలు మెరుగు పడతాయని చెప్పవచ్చు. రిజర్వాయర్ ప్రాజెక్టు నివేదికను కలెక్టర్ ప్రభుత్వానికి పంపనున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డిప్యూటీ ఇంజనీర్‌అధికారులు మరియు మిడుతూరు తహసిల్దార్ శ్రీనివాసులు,గడివేముల తహసిల్దార్ ,వీఆర్వోలుఅధికారులు పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మీక తనిఖీ

**గడివేముల మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి కే.సుధాకర్ రెడ్డి, గడివేముల ఎంఈఓ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, ఎంఈఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అపార్ వర్క్ షాప్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ, అపార్ అనేది విద్యార్థికి విద్యాసంబంధమైన ఒక గుర్తింపు సంఖ్య, దీని ఆధారంగా విద్యార్థి యొక్క అన్ని సర్టిఫికెట్లు భవిష్యత్తులో డిజీ లాకర్ ద్వారా జారీ చేయబడతాయి. కావున అపార్‌ను జాగ్రత్తగా తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వీలైనంత త్వరలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని వారు సూచించారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ విమల వసుంధర దేవి, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది విజయ్, హిదాయతుల్లా, చందు నాయక్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం-ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**- మండల కేంద్రము నందు బస్ స్టాండ్ సెంటర్లో స్రీలకు టాయిలెట్ సౌకర్యం కలిపించాలని వినతి..**

**- మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ.**

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెలగల్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపిపి బొంతల మునెప్ప అధ్యక్షతన , ఎంపిడిఓ రాణెమ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దస్తగిరికి తెలుగుదేశం నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.అనంతరంఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు నియోజక వర్గంలో వారంలో ఒక్క మండలం ఎన్నుకొని ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని అదేశాలున్నాయన్నారు. అందులో భాగంగా ముందుగా మండలానికి రావడం జరిగిందన్నారు. ప్రజలనుండి స్వయంగా వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి వినతులను తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎంపీడీవో రానెమ్మ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికకు మొత్తం 78 దరఖాస్తులు వచ్చాయని ఇందులో ముఖ్యంగా పెన్షన్ల కొరకు దాదాపుగా 27 దరఖాస్తులు వచ్చాయని, వివిధ శాఖలకు సంబంధించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించి ప్రతి దరఖాస్తును తప్పనిసరిగా పరిష్కరిస్తామని తెలిపారు. మండల కేంద్రంబస్ స్టాండ్ సెంటర్ నందు మహిళకు టాయిలెట్ సౌకర్యం గ్రామాలకు సరైన రహదారి త్రాగునీటి కొరకు ఎక్కువ వినతులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, తహసిల్దార్ టి శ్రీనివాసరెడ్డి,ఎంపీడీవో రానెమ్మ, ఎంపీపీ బొంతల మునెప్ప, ఎస్ఐ తిమ్మారెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ డిఇ. శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల నుండి వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

# రోడ్డు నిర్మాణ మరమ్మత్తు పనులు

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కర్నూలు రోడ్డు కేజీఎన్ సర్కిల్ ను సుందరంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు 16 లక్షలతో నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని టీడీపీ నాయకులు బందే నవాజ్ తెలిపారు. గురువారం కర్నూలు రహదారి మరమత్తు పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో టిడిపి కౌన్సిలర్లు వహీద్ తదితరులు పాల్గొన్నారు.



సూర్య శుక్రవారం । 25 అక్టోబర్ 2024

### శ్రీగిరిపై నవంబర్ 2 నుండి

# కార్తీక మాసోత్సవాలు ప్రారంభం

- కార్తీకంలో ఆర్జిత సేవలు రద్దు
- రద్దీ రోజుల్లో స్పర్శదర్శనాలు, సామూహిక అభిషేకాలు రద్దు
- రద్దీ రోజులలో స్వామివార్ల స్పర్శదర్శనం నిలుపుదల
- సాధారణ రోజులలో నిర్దిష్టవేళలో మూడు విడతలుగా స్వామివారి స్పర్శదర్శనం
- స్పర్శదర్శనం,ఇతర ఆర్జిత సేవల టికెట్లు ఆన్లైన్లో అందుబాటు
- శ్రీశైలం దేవస్థానం ఇన్చార్జి ఈవో చంద్రశేఖర్ రెడ్డి



**శ్రీశైలం, మేజర్‌న్యూస్:** శ్రీశైల మహాక్షేత్రంలో నవంబరు 2 నుంచి డిసెంబరు 1వ తేదీ వరకు నిర్వహించనున్న కార్తీక మాసోత్సవాల్లో ఆర్జిత సేవలు నిలిపేయనున్నట్లు దేవస్థాన ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి ఇ.చంద్రశేఖర్రెడ్డి తెలిపారు. కార్తీక మాస ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన అనంతరం ఆయన ఆయన మాట్లాడుతూ కార్తీకమాసం మొదటి, రెండు, మూడు ,నాల్గవ శని,ఆది,సోమవారాల్లో గర్భాలయ అభిషేకాలు,మల్లన్న స్పర్శ దర్శనం పూర్తిగా రద్దు చేస్తామన్నారు. అలాగే రద్దీ రోజులలో శని,ఆది, సోమవారాలతోపాటు కార్తీక శుద్ద ఏకాదశి,పౌర్ణమి రోజులలో అమ్మవారి కుంకుమార్చనను వేదాశీర్వచన మండపంలో ఏర్పాటు చేస్తామన్నారు.రద్దీ రోజులు మినహా సాధారణ రోజుల్లో మూడు విడతలుగా మల్లన్న స్పర్శ దర్శనం ఉంటుందన్నారు. కాగా కార్తీక మాసములో రద్దీ రోజులు మినహా ఇతర సాధారణ రోజులలో మూడు విడతలవారిగా శ్రీస్వామివారి స్పర్శ



దర్శనానికి అవకాశం కల్పించడింది. రద్దీ రోజులలో మినహా సాధారణరోజులలో ( మొత్తం 14 రోజులు)మూడు విడతలుగా సామూహిక అభిషేకాలు నిర్వహించబడుతాయి. తదుపరి భక్తులు శ్రీస్వామివారి స్పర్శదర్శనం టికట్లను ఆన్లైన్ ద్వారా మాత్రమే పొందవవలసి వుంటుంది.కాగా రద్దీరోజులైన శని, ఆది, సోమవారాలు మరియు కార్తీక శుద్ధ ఏకాదశి, పౌర్ణమి రోజులందు (కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) రూ.500/-ల దర్శనం టికెట్లు కూడా అందుబాటులో ఉంచబడ్డాయి. అయితే ఈ రద్దీరోజులలో రూ.500 టికెట్ పొందిన వారికి కూడా శ్రీ స్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది. ఈ రూ.500 అలంకార దర్శన టిక్కెట్లను ఆన్లైన్లో పొందవచ్చు. దేవస్థానం వెబ్ సైట్ www.srisalladevasthanam.org ద్వారా ఆయా టికెట్లను ముందస్తుగా పొందవచ్చు. అదేవిధంగా గూగుల్ స్టోరు నందు ంతీఅయిఖఅశ్రీఖ ఽవఝుర్ష్ఖుఖుఎ మొబైల్ యాప్ను డౌన్లోడ్ చేసుకొని కూడా టికెట్లను పొందవచ్చు. అదేవిధంగా నవంబరు నెల టికెట్ల కోటాను అక్టోబరు 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంచడం జరుగుతుంది. టిక్కెట్ల లభ్యతను బట్టి ప్రారంభ సమయానికంటే ఒక గంట ముందు వరకు కూడా భక్తులు ఆన్లైన్లో టికెట్లను పొందే అవకాశం కల్పించబడింది. కాగా అయితే రూ.150 రుసుముతో గల శీఘ్రదర్శనం (శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే) మరియు రూ.300 రుసుముతో గల అతిశీఘ్రదర్శనం టికెట్లను(శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే)ఆన్లైన్ తోపాటు కరెంట్ బుకింగ్ ద్వారా కూడా పొందవచ్చు.కార్తీక మాసంలో ఉచిత స్పర్శదర్శనం తాత్కాలికంగా రద్దు చేయబడింది.

# ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారిస్తాం

### – కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

### – భారీ శబ్దాలతో వచ్చే 110బైక్ సైలెన్సర్లు ధ్వంసం

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్:** నగరంలో ట్రాఫిక్ సమస్యలపై దృష్టి సారిస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ అన్నారు. గురువారం కర్నూలు పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు దగ్గర అధిక శబ్దం వచ్చే 110సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎవరైనా మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు, తోటి వాహనదారులకు అసౌకర్యం కలిగించే సైలెన్సర్లు ఉన్నవారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలను తప్పక పాటించాలన్నారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ జె.బాబుప్రసాద్, కర్నూలు పట్టణ సీఐలు మన్సురుద్దీన్, నాగరాజారావు, రామయ్య నాయుడు, మురళీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



సైలెన్సర్లను పరిశీలిస్తున్న ఎస్పీ



సైలెన్సర్లను రోడ్ రోలర్‌తో ధ్వంసం చేస్తున్న దృశ్యం

### నేడు ప్రభుత్వాసుపత్రిలో

# అన్న క్యాంటీన్ పునఃప్రారంభం

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని ప్రభుత్వాసుత్రిలో నూతన అన్న క్యాంటీన్‌ను శుక్రవారం ఉదయం 8.30గంటలకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ పునఃప్రారంభించనున్నారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, మేయర్‌బి.వై.రామయ్య, కమిషనర్ ఎస్.రవీంద్రబాబు, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ ప్రభాకర్‌రెడ్డి పాల్గొననున్నారు.

### కర్నూలు డీఈవోగా

# ఎస్.శ్యామ్యూల్‌పాల్



**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కర్నూలు జిల్లా డీఈవోగా ఎస్.శ్యామ్యూల్ పాల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఆయనను జిల్లా విద్యాధికారిగా ప్రభుత్వం నియమించడం పట్ల పలు వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. సాధారణ ఉద్యోగి నుంచి అంచెలంచెలుగా డీఈవో స్థాయికి శ్యామ్యూల్‌పాల్ ఎదిగారు. జిల్లా విద్యాశాఖలో ఆయనకు మంచి పేరుంది.

సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మండల ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, సూర్యదినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.


శ్రీ నరవ రమాకాంతారెడ్డి
రాష్ట్ర టీడీపీ తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి, పెద్దకడుబూరు మండలం.
ఎం.నరసన్న
తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షుడు,చిన్నకడుబూరు.

సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
డి.నారాయణరెడ్డి డిగ్రీ కళాశాల
(రాయలసీమ యూనివర్సిటీ అనుబంధ సంస్థ, కర్నూలు)
కేజీరోడ్డు, పాములపాడు. సెల్: 9441000026, 944100035
WWW.dnreddycollege.com
మా కళాశాల యందు డిగ్రీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి.
* B.A./ B.Com(Computer Application / B.Sc.(B.Z.C) B.Sc.(M.P.cs)computer Science * M.Com.(Profession)
అడ్మిషన్లు, క్లాసులు ప్రారంభం

దుగ్గెంపూడి నారాయణరెడ్డి(ఎంఏ)
కరస్పాండెంట్

### కార్తీక మాసంలో భక్తులకు

# మెరుగైన వసతులు

- రుద్రగుండం పుష్కరిణిలో స్నానాలకు అనుమతి
- పరోక్ష సేవను సద్వినియోగం చేసుకోండి
- 15న కార్తీక పౌర్ణమి, కోటి దీపోత్సవం
- 29న లక్ష బిల్వార్చన - 30న కుంకుమార్చన



మాట్లాడుతున్న ఈవో, వేదపండితులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** నవంబర్ 2 నుంచి మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే కార్తీక మాస ఉత్సవాలకు భక్తులకు మెరుగైన సేవలను అందిస్తూ ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నట్లు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం దేవస్థానం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆహ్లాదకర వాతావరణంలో దర్శనం, అభిషేకాలు, అర్చనలు, కేథారేశ్వరస్వామి నోములు నోచుకునే విధంగా ప్రత్యేక వసతులను కల్పిస్తున్నామన్నారు. కార్తీక మాసం అంటేనే ప్రత్యేకత సంతరించుకున్న పుణ్యస్నానాల కొరకు రుద్రగుండం పుష్కరిణిలో నిరంతరంగా స్నానాలకు అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శని, ఆది, సోమవారాల్లో తెల్లవారు జామున 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు నిరంతర దర్శనాన్ని కల్పిస్తున్నామన్నారు. ఆది,సోమవారాల్లో సామూహిక అభిషేకాలు, సామూహిక కేథారేశ్వరస్వామి వ్రతాలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నవంబర్ 2న సాయంకాలం ఆకాశ దీపం కార్యక్రమంతో కార్తీక మాసం దీపోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 15న కార్తీక పర్వదినాన్ని పురష్కరించుకొని కోటి దీపోత్సవం, జ్వాలా తోరణం, గంగాహరతులు నిర్వహించబడతాయన్నారు. కార్తీకమాస ప్రత్యేకతను పురస్కరించుకొని నవంబర్ 29వ తేదీన మాస శివరాత్రి సందర్భంగా మహా రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించబడతాయన్నారు. 30వ తేదీన అమావాస్యను పురష్కరించుకొని అమ్మవారికి లక్ష కుంకుమార్చన కార్యక్రమం, సాయంకాలం శాంతి కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందన్నారు. భక్తులు ఎలాంటి అపోహలకు పోకుండా నది తీర్థం కలసిన క్షేత్రం మహానంది క్షేత్రమని స్వయంబుగా వెలసిన స్వామి వారికి విశేష పూజలు నిర్వహించుకునేందుకు భక్తులు తరలి రావాలని వారు కోరారు. భక్తుల సౌకర్యార్థం ఈ ఏడాది ప్రత్యక్షంగా రాలేని వారి కోసం పరోక్ష సేవా కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఎవరైనా భక్తులు రూ. 2 వేలు చెల్లిస్తే కార్తీక మాసం 30 రోజుల పాటు నిత్యం వారి గోత్ర నామాలతో అభిషేకం చేయడం జరుగుతుందన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చివరన వారి ఇంటికి తీర్థ ప్రసాదాలు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ మధు, వేదపండితులు రవిశంకర్ అవధాని, ప్రధాన అర్చకులు అర్జున శర్మ, ఉప ప్రధాన అర్చకులు జనార్ధన్ శర్మ, పర్యవేక్షకులు శశిధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సూర్య దినపత్రికకు 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీమతి రాజకుమారి గణియా
జిల్లా కలెక్టర్,నంద్యాల.
ప్రజల పక్షాన నిలబడి, నిజాలను నిర్భయంగా ప్రచురిస్తూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకవస్తున్న సూర్యదినపత్రికకు, యాజమాన్యానికి, విలేఖరులకు, ప్రజలకు ఇవే మా 18వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

వై.వి.మల్లికార్జున
జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, నంద్యాల.

ఫణీశ్వరరెడ్డి
మండల వ్యవసాయ శాఖ అధికారి,
పాములపాడు, నంద్యాల జిల్లా.